ఆదిలాబాద్-మంచిర్యాల



తెలంగాణ దినపత్రిక
# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 31
అక్టోబర్ 2024 , పేజీలు 05




## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..
- ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అంశాలపై ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ




# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్30, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ రీసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు, మున్సిపల్ ఎ.ఈ.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్ ను కేటాయించి ఒక బ్లాక్ క్రింద 150 నుండి 175 కుటుంబాలు కేటాయించి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన స్టిక్కర్లు, మార్గదర్శకాలు, ఇతర సామాగ్రి, ఇళ్ళ జాబితా వివరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్.ఎ.లు, టి.ఎ.లు, ఎ.ఈ.ఓ.లు, ఈ-పంచాయతీ, ఈ.జి.ఎస్. ఆపరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, అతిథి అధ్యాపకులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లో 175 కంటే అధికంగా ఉంటే అట్టి బ్లాక్ లను చిన్న యూనిట్లుగా విభజించి సర్వే నిర్వహించాలని, ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్ కు డేటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్వైజర్‌ను నియమించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సందర్శించి వివరాలను పునఃపరిశీలించాలని తెలిపారు. నోడల్ అధికారుల నియామకంలో డాటా, కమ్యూనిటీ నిర్వహణ, జనగణనలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర అధికారులు, క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి ఎన్యుమరేషన్లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ప్రతి మండల స్థాయి శిక్షకులు మండలంలో గరిష్టంగా 50 మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని,సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రోజువారి పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గం.ల లోపు ప్రణాళిక శాఖకు అందించాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏఐటీయుసి 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మందమర్రి, అక్టోబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక లోకాన్ని ఏకం చేసి కదిలించిన ఏఐటీయూసీ యూనియన్ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ జెండాను యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందనీ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిన ఏఐటియుసి నేటికి 105 వ ఆవిర్భావ వేడుకలను జరుపుకొంటుందని అన్నారు. కార్మికుల పక్షాన ఏఐటీయూసీ చేపట్టిన పోరాట ఉద్యమాలతోనే అనేక హక్కులు సాధించబడ్డాయని, కార్మిక శ్రేయస్సు కోసం విరోచిత పోరాటాలు సాగించిన చరిత్ర ఏఐటీయూసీకి మాత్రమే ఉందని అన్నారు. ఎన్నో త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని, ఆ చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు ఎందరో ప్రాణత్యాగాలు చేసి కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టారని అన్నారు. కార్మిక హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తున్న ప్రభుత్వాలపై పోరును మరింత ఉధృతం చేయాలని కార్మిక హక్కులు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం అసంఘటిత కార్మికుల భద్రత సామాజిక న్యాయం కోసం కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ పాలకులు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమ బాట చేపట్టాలని యువ కార్మికులు యూనియన్ బలోపేతానికి కృషి చేసి భావితరాలకు హక్కులు సాధించి పెట్టాలని యువ కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ యూనియన్ నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్ మెంట్ లపై ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో యూనియన్ జెండాలను ఆవిష్కరించారు. సివిల్ డిపార్ట్ మెంట్ లో వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ యూనియన్ జెండా ఆవిష్కరించి సందేశాత్మక సందేశాన్ని అందించారు. అనంతరం గనిలో విధులు నిర్వహిస్తున్న 109 మంది ఉద్యోగులకు జనరల్ మజ్దూర్ ప్రమోషన్స్ పత్రాలను గని మేనేజర్ ప్రదీప్ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణలు కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, శర్మ, కలువల శ్రీనివాస్, కుమార్, ఓదెలు, మేకల సంతు, పంగ చంద్రశేఖర్, పారిపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను

# వేటాడితే శిక్ష తప్పదు

## - ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్

**తిర్యాని,అక్టోబర్30 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి అడవి పంది మృతికి కారకులైనా ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి (సిర్పూర్ కోర్టు ) ఆదేశాల మేరకు 14 రోజుల పాటు రిమాండ్కు జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ కు తరలించినట్లు ఫారెస్టు రెంజ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన మండలంలోని గంభీరావుపేట గ్రామానికి చెందిన దుర్గం బానయ్య అనే వ్యక్తి గ్రామ శివారులోని తన పంట పోలం చుట్టు అమర్చిన విద్యుత్ తీగలను అమర్చాడు. ఈనేపథ్యంలో మంగళవారం అడవిపంది విద్యుత్ తీగలకు తాకి విద్యుత్ సరఫరా జరగడంతో మృతిచెందింది. కాగా



మృత్తువాత చెందిన అడవిపందిని పంటపోలం నుంచి తినేందుకు తీసుకెళ్తున్నా మండల కేంద్రానికి చెందిన జల్లె సత్తయ్య ను ఆదుపులో తీసుకోని ఇద్దరిపై కేసు నమెదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడే వారి పట్ల కఠినంగా వ్యహరించడంతో పాటు అడవుల సంరక్షణలో ఎలాంటి రాజీ పడేదిలేదన్నారు. ఆయన వెంట సెక్షన్ అధికారీ శ్రీనివాస్.కోర్టు డ్యూటి ఆఫీసర్ అనిల్ కుమార్ బీట్ అధికారి మధుకర్ ఉన్నారు.

# ఆదివాసి గ్రామాలలో గుస్సాడి చప్పుళ్ల షురూ









**గుడిహత్నూర్,అక్టోబర్, 30 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోనితోషం గ్రామంలో ప్రతి సంవత్సరం జరుపుకునే గుస్సాడీ డప్పు చెప్పుళ్ల, తుడుంమోతలు గజ్జల సవ్వళ్ళు, మహిళల రేలాపాటలు యువకుల చచోయ్ (కోలాటాలు) నృత్యాలు సంప్రదాయాల నృత్యాలతో ఆదివాసి గ్రామాలలో గుస్సాడి(దండారి) చప్పుళ్ళు షారు అయ్యాయి ఆదివాసి గోండు గుడాలలో ప్రారంభమైనాయి సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ఆదివాసులు సంబరం ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడి (దండారి) ప్రారంభమైనయ్యాయి సంస్కృతి సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ఆదివాసుల ప్రాణాపదంగా భావిస్తారు ముఖ్యంగా దండారి సంబరం ఆదివాసి గోండ గుడాలలో అంబరాన్ని అంటుకుంటుంది ఆదివాసి పెద్ద పండుగ అంటే దండారి అని చెప్పవచ్చు దీపావళి ముందు భోగి లో ప్రారంభమయ్యే దండారి ఉత్సవాలు దీపావళి తర్వాత కొలబోడితో ముగిస్తాయి గూస్సాడీలు చాలా కీలకం దీపావళి పండుగా నైపబధ్యంలో ఆదివాసి గ్రామాలలో ప్రతి గోండు గూడిలలో ఘనంగా నిర్వహిస్తారు ఏ ఆదివాసి గ్రామాలలో చూసిన గుస్సాడి చప్పుళ్ళు వినిపిస్తాయి దండారి సమూహాలుగా చేరి సాంప్రదాయ నృత్యాలు పరదర్శిస్తారు దండారిలో గుస్సాడీ ల వేశధారణ ప్రత్యేక ఆకట్టుకునేలా ఉంటుంది అందరూ ఒకే రకంగా దుస్తులు ధరిస్తారు దండారి నిర్వహించే గ్రామాల్లో ప్రత్యేక అలంకరణలతో పండుగ వాతావరణం నెలకొంటుంది దండారి ఉత్సవాల పండుగ ముగిసే వరకు ఓకే దగ్గర ఉంటారు స్నానాలు సైతం చేయరు నృత్యం చేసేవారు శరీరం నిండా బూడిది పూసుకుంటారు ముఖానికి మసి రాసుకుంటారు ప్రత్యేకమైన పేర్లను దండలుగా ధరిస్తారు మెడలో రుద్రాక్షలు అడవుల్లో దొరికే ఇతర రకాల కాయలు గవ్వలతో దండలు మెడలో వేసుకుంటారు కుడి చేతిలో మంత్రదండం పట్టుకుంటారు గుస్సాడీ నృత్యం చేసే వారి వారిని దేవతలు ఆహ్వానిస్తారని వారి చేతిలో మంత్రందండంతో శరీరాన్ని తాకితే ఇలాంటి వ్యాదులైన నయమవుతాయని గోండుల నమ్మకం సంతానం లేని వారు గుస్సాడీలు ఇంటికి ఆహ్వానించి అతిథి భోజనాలు వడ్డిస్తే సంతానం కలుగుతుందని నమ్మకం తలపై నెమలి ఈకల టోపీలు కాళ్లకు గజ్జలతో వాయిదద్యాల చెప్పులకు అనుగుణంగా ప్రత్యేక నృత్యాలుచేస్తారు మహిళల రేల పాటలు యువకుల కోలాటలు సంప్రదాయంగా ముత్యాలతో ప్రత్యేక ఆకర్షణ ఉంటాయి దండారి ఉత్సవం కోసం ఒక గ్రామం నుంచి మరోక గ్రామం కు బయలుదేరుతున్న సమయంలో ఆ గ్రామంలోని వారంతా క్షేమంగా ఉండాలని సమీపంలోని చుకద గట్టి గుడికి ముడి వేయడం చేస్తారు ఆ గ్రామంలోని ఇలాంటి కీడు జరగదని తిరిగి వచ్చే అంతవరకు మా ఊర్లో చల్లగా కాపాడని అంటూ వాయిదా చెప్పులతో గుస్సాడీలు ప్రత్యేక పూజలు చేస్తారు ఇలా ఒక్క సంవత్సరం ఒక గ్రామం చెందినవారు ఇంకో గ్రామానికి వెళ్లి సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజలు వారి అతిథి మర్యాదలను స్వీకరిస్తారు ఈ సందర్భంగా గుస్సాడి చచోయ్ నృత్యాలు చేస్తారు తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయం ఉత్సాహాలుగా గ్రామానికి చెందిన వారు మరో గ్రామానికి వెళ్లిన నిర్వహించడాన్ని దండారి గుండులకు ప్రతిష్టించిన హెత్మాసర్, పెన్ దేవతలను ఆరాధించే క్రమంలో మీరు నిర్వహించే సంబరాలను దండారి ఉత్సవాలుగా నిర్వహించుకుంటామని ఆదివాసుల పెద్దలు అంటున్నారు దీపావళి ముందు ప్రారంభం అయ్యే ఈ ఉత్సవాలను దీపావళి తర్వాత నిర్వహించే కోలబోడి పండుగగా నిర్వహించి ముగిస్తారు అనంతరం గుస్సాడీలు అలంకారణ సామాగ్రికి దిష్టి తీసి వస్తు సామాగ్రిని ఒక చోటకు చర్చి ఉయ్యాలలో పెట్టి జోల పాడుతూ గ్రామ పెద్ద (పటేల్) ఇంట్లో భద్రపరచడం ద్వారా దండారి ఉత్సవాలు ముగిస్తారు ఈ వేడుకలు ఈ కార్యక్రమంలో తోషం పటేల్ ఉర్వేత గోవింద్ మహాజన్ యేర్మ కిష్టుప ఆదివాసేన మండల అధ్యక్షుడు సేడ్మకీ భీరావ్,పేదుర్ మారుతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 31 అక్టోబర్ 2024

### శ్రీ అక్షర విద్యార్థులు
## పాఠ్యాంశ భాగంగా క్షేత్రస్థాయి పర్యటన





**ముధోల్,అక్టోబర్30,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర విద్యార్థులు ఆరవ తరగతికి చెందిన విద్యార్థులు పాఠ్యాంశంలో భాగంగా బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మండలంలోని తపాలా శాఖ ప్రభుత్వ ఆసుపత్రి మరియు పోలీస్ స్టేషన్ను సందర్శించి ప్రభుత్వం ప్రజల పట్ల తీసుకుంటున్నటువంటి జాగ్రత్తలు , ప్రభుత్వం ప్రజల పట్ల అందుబాటులో ఎలా ఉంటుంది అనే విషయంపై క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. సాంఘిక శాస్త్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం అను పాఠ్యాంశంలోని అంశాలను తెలుసుకోవడానికి ప్రత్యక్షంగా పర్యటించడంతో ప్రభుత్వం ప్రజల కోసం వివిధ రకాల శాఖల ద్వారా ఏ రకంగా అందుబాటులో ఉందో విషయాన్ని సంబంధిత శాఖల అధికారులు మా విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. తపాల శాఖ ద్వారా ప్రజలకు ఏ రకమైన ఉపయోగకరంగా ఉంటాయో వాటి గురించి పి. గంగయ్య, పంకజ్ క్లుప్తంగా వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు తదితర విషయాల గురించి,రక్తపరీష నమూనాలను వైద్యులు డాక్టర్ సువర్ధన్ విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా ముధోల్ పోలీస్ స్టేషన్లో పోలీసులు ప్రజల పట్ల ఏ రకంగా అందుబాటులో ఉంటారు, రక్షణ పట్ల ఏ రకంగా చర్యలు మరియు సాధారణ వ్యక్తి ఫిర్యాదు ఎలా చేయాలి, కొత్త టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అనే విషయాలను అక్కడి పోలీస్ అధికారులు ఎస్సై సాయికిరణ్, షీ టీం గంగామణి లు మా విద్యార్థులకు క్లుప్తంగా వివరించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్త చేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇస్తూ వారి యొక్క బాధ్యతలను గుర్తు చేసి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం ప్రధాన వీధుల్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , భగత్ సింగ్ యొక్క విగ్రహాలను సందర్శించి వారు దేశానికి చేసిన ఎనలేని సేవలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుభాష్ , అకాడమిక్ ఇంచార్జ్ స్వప్నగంధ శర్మ, మధు షిండే ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన
## ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి

**ముధోల్,అక్టోబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ముధోల్ నియోజకవర్గంలో ఉన్న హౌసింగ్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, విడుదల చేస్తే చివరి దశలో ఉన్న మిగిలిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా అందించడానికి వీలుగా ఉంటుందని కోరారు. భైంసాలో నిర్మించిన 660 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తియినవి. వాటిలో ఫ్లోరింగ్ పని,నీటి సరఫరా,విధ్యుత్ సరఫరా,ఇతర అవసరాలు పూర్తి చేయడానికి నిధులు తొందరగా మంజూరు చేసి పనులు పూర్తి చేసి భైంసా లబ్ది దారులకు కూడా లాటరీలో వచ్చిన వారికీ ఇందిరమ్మ (డబల్ బెడ్ రూమ్)ఇండ్లలో వెళ్ళటానికి అనుమతించాలని కోరడం జరిగింది.



# మొక్కలే జీవకోటికి ఆధారం

**ముధోల్,అక్టోబర్30,సూర్య మేజర్ న్యూస్**



మొక్కలే జీవకోటికి ఆధారమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, బీజే పీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్లోని డిగ్రీ కళాశాల అవరణ లో మొక్క లను నా టారు.ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు.మొక్కలే మానవుడికి ఆధారమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటి,భావితరాల మనుగడ కోసం మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ నాయకులు రోళ్ల రమేష్,తాటివార్ రమేష్,వరగంటి జీవన్,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులున్నారు.

### అతిథి అధ్యాపకుల కోసం
## దరఖాస్తు చేసుకోండి

**ముధోల్, ఆక్టోబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. పిజిటి భౌతిక శాస్త్రం, జె.ల్ గణిత శాస్త్రం పోస్టుల కోసం మహిళా అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60% ఉత్తీర్ణత,బి.ఎడ్, టెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అక్టోబర్ 31 నుండి నవంబర్ 4 తేదీ వరకు టీటీడబ్ల్యు యుఆర్ జిసి బాలికల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## సమాజ సేవకునికి ఘనంగా సన్మానం
### - సమాజంలోని పలు సామాజిక సమస్యలపైన అలుపెరుగని పోరాటం

**భైంసా టౌన్,అక్టోబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని నరసింహ కళ్యాణ మండపంలో నిర్వహించిన అంగన్వాడీ సెక్టార్ మీటింగ్ కార్యక్రమంలో బాగంగా సమాజంలోని పలు సామాజిక సమస్యలపైన అలుపెరుగని పోరాటం చేస్తున్న సమాజ సేవకుడు,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరిని సిడిపిఓ అధికారులు,సమాజ సేవకుడు పబ్బు ధర్మపురి,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ విజన్ మొబిలైజేషన్ లో భాగంగా బాల్యవివాహాల వల్ల పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని,బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని చెబుతూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎఫ్ఎసి రాజశ్రీ,అంగన్వాడి సూపర్వైజర్లు వెంకటలక్ష్మి,విజయలక్ష్మి, విజన్ ఎన్జీవో కమ్యూనిటీ మొబిలైజర్ అనురాధ,చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు భూషణ్,మరియు వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## దండారి ఉత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్,30అక్టోబర్ సూర్య మేజర్ న్యూస్:**



శాంతాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన దండారి ఉత్సావాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చి ఆయనకు గ్రామస్తులు గుస్సాడీలు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం మండలంలో గల 36 దండారీలకు రూ15 వేల చొప్పున దండారి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్ పి ఎ సి ఎస్ చైర్మన్ సంజీవ్ ముండే నాయకులు జమీర్,శగీర్ ఖాన్ జాదవ్ రమేష్, రవి నాయక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### దండారి ఉత్సవాల్లో పాల్గొన్న
## మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



**బోథ్, అక్టోబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని బాబెర గ్రామంలో జరిగిన దండారిలో ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా గ్రామానికి చెందిన దండారి బాబర గ్రామాస్తులు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కి ఘనంగా డప్పు- వాయిద్యాలతో- గుస్సడి నృత్యాలతో -ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువలతో సన్మానం చేశారు .ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ దండారి ఉత్సవాలకు ఆహ్వానించిన బాబేర గ్రామస్తులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురవాలని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సాహకరంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,సురేష్,అల్లకొండ ప్రశాంత్, బోడ్డు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ రవి ,బబుసింగ్, రుప్చండ్ , ఎఫ్తేకర్ గ్రామ పటేల్.లు.దేవారి మహజన్,పూజారి, గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**గుడిహత్నూర్: అక్టోబర్, 29 మేజర్ సూర్య న్యూస్:**



జాదవ్ రమ్య (ఫైల్ ఫోటో )

మండలంలోని డోంగ్ర గావ్ గుడిహత్నూర్ మధ్య జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ కు చెందిన జాదవ్ మదుకర్, జాదవ్ రమ్య అనే దంపతులు మోటార్ సైకిల్ పై ఆదిలాబాద్ వైపు వెళుతున్న వారి మోటార్ సైకిల్ ను వెనుక నుంచి వస్తున్న గుర్తి తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు వారిని వెంటనే 108 అంబెలెన్స్ లో చికిత్స నిమిత్తం రిమ్స్ కు తరలించారు వైద్యులు పరీక్షించగా అప్పటికే జాదవ్ రమ్య(30) మృతి చెందినట్లు తెలిపారు ఆమె భర్తకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతున్నాడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**కడెం,అక్టోబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

కదం మండలం లోని ఎల్లగడప గ్రామం లో ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ ముధోల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు, అలాగే ఆపరేషన్ అవసరం అయినవారిని ఉచిత కంటి ఆపరేషన్ కు ఎల్ వి ప్రసాద్ ముధోల్ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది, కోఆర్డినేటర్స్ సాయన్న, ఓంప్రకాష్, సిబ్బంది వర్ష, సురేష్ శివ, వికాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ కి సన్మానం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, డిప్యూటీ సూపరిండెంట్ రవీందర్ రెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం ఎస్ ఓ టు జి ఎన్ ఎం సత్యనారాయణ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా అభివృద్ధిలో బి సంజీవరెడ్డి తనదైన ముద్రవేశారని వారి అనుభవంతో శ్రీరాంపూర్ ఏరియాను ఉత్పత్తి ఉత్పాదకలో, సంక్షేమ కార్యక్రమాలలో ముందు ఉండాలని గుర్తు చేశారు. అలాగే సివిల్ విభాగంలో పనిచేసి పదవి విరమణ పొందుతున్న రవీందర్ రెడ్డి కూడా అభినందనీయులని, పదవి విరమణ అనంతరం వీరి, యొక్క శేష జీవితం ఆయురారోగ్య , అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, జిఎం కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన సమాచార శాఖ కమిషనర్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం నాడు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ని బి.ఆర్.కె భవన్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొత్త కమిషనర్ కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన కంది శ్రీను

**మందమర్రి, అక్టోబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నారి ఇటీవల ప్రమాదవశాత్తు వేడి సాంబారులో పడి గాయపడగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని సంకల్పించిన మందమర్రి పట్టణానికి చెందిన ఏఐటియుసి బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి కంది శ్రీనివాస్ దంపతులు దాతల ద్వార సేకరించిన మొత్తాన్ని అందించి, బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. మంగళవారం మంచిర్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలుణ్ణి కంది శ్రీను దంపతులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలుని చికిత్స కోసం విరాళాల ద్వారా సేకరించిన 12200 రూపాయల నగదును బాలుని తల్లిదండ్రులకు అందచేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ బి జోన్ కి చెందిన బాలుడు వరుణ్ (3) ఇటీవల ప్రమాదవశాత్తు వేడి వేడి సాంబారులో పడి 60%గాయాలు అయ్యాయి. పేద కుటుంబం కావడంతో బాలుని వైద్యానికి ఇబ్బంది కాకూడదనే మంచి మనసుతో వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా కంది శ్రీను విరాళాలు సేకరించారు. మేము సైతం అంటూ ఆపదలో ఉన్న బాలుని వైద్యానికి ముందుకు వచ్చి ఆర్థిక చేయూత నిచ్చిన ప్రతి ఒక్కరికి కంది శ్రీను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం చేసిన దాతల పేర్లను తల్లిదండ్రులకు అందచేశారు.బాలుని చికిత్సకోసం ముందుకు వచ్చిన కంది శ్రీనివాస్ దంపతులను, ముందుకు వచ్చిన దాతలకు బాలుని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి - అదనపు జిల్లా కలెక్టర్ శ్యామల దేవి

**తలమడుగు అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్య క్రమంలో భాగంగా నియమించబడిన ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వం అందించిన నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. బుధవారం తలమడుగు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో, సిబ్బందికి సర్వే నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించే విషయాలపై అవగాహన కల్పించారు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లును నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ అనంతరం ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాక్ ల ప్రకారం వివరాలు సేకరించాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఎన్యు మరేటర్ల పనితీరును మెరుగుపరుస్తూ అవసరమైన సహాయా న్ని అందించాలని మండల అధికారులకు తెలిపారు. సర్వే ప్రక్రియలో పాల్గొన్న వారికి ప్రభుత్వం నుండి తగిన గౌరవ వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గజానన్ ఎమ్మార్వో రాజమోహన్ ఎంపీడీవో చంద్రశేఖర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రభాకర్ ఎం పి ఓ ఏఎస్ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలి


**శ్రీరాంపూర్, అక్టోబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆదిత్య పబ్లిక్ స్కూల్లో అవినీతికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలి అని, పిల్లలకు అవగాహన కార్యక్రమాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో ఉన్న అవినీతి, పూర్తిగా తొలగి పోవాలంటే రేపటి పౌరులైన ఈతరం విద్యార్థులు. అందరూ నడుం బిగించి అవినీతికి వ్యతిరేకంగా నిలబడాల్సిన, అవసరం ఉందని తెలియజేశారు. ఏ ప్రభుత్వ శాఖలో అయినా నిబంధనల ప్రకారం పనులు జరగాల్సి ఉంటుందని, కానీ కొంతమంది లంచాలు తీసుకొని పనిచేసే వాళ్లు ఉన్నారు. వారిపట్ల అప్రమత్తంగా ఉండి, అటువంటి వారి వివరాలు ఆధారాలతో సహా వారి పై అధికారులకు తెలియజేసిన ఎడల, అవినీతి నిరోధించడం సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకులో స్కూలు పిల్లలందరికీ జమ ఖాతాల్ని ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పిల్లలు వారి పరిధి మేరకు, సమాజంలో అవినీతి జరగకుండా చూసే విధంగా పాఠశాలలో కూడా విద్యను నేర్పాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్

**నిర్మల్ అక్టోబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారంఆయనను నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గతంలో నిలిచిపోయిన టీయూఎఫ్ఐడిసి,ఎస్డిఎఫ్ 80 కోట్ల నిధులు విడుదల చేయాలని,ఓల్డ్ సిటీ లో రోడ్డు వెడల్పు సందర్భంలో ఇళ్లు నష్టపోయిన173 మందికి నష్టపరిహారం క్రింద 2 బి హెచ్ కే ఇళ్ళు అందించాలని,పాత ఏంఆర్ఓ కార్యాలయం వద్ద తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ కోసం 1 కోటి రూపాయలు విడుదల చేయాలని, సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించి,వినతి పత్రాన్ని అందచేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం, త్వరలోనే పట్టణ అభివృద్ధి కి నిధులు విడుదల చేయుటకు, 2 బి హెచ్ కే డబుల్ బెడ్ రూమ్ అందించుటకు ,కృషి చేస్తానని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.





వ్యవసాయ చట్టాలపై, న్యాయ సహాయ

# విధానాలపై అవగాహన అవసరం

## - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మారం అర్పిత రెడ్డి



**మందమర్రి, అక్టోబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన వ్యవసాయ చట్టాలపై, న్యాయ సహాయ విధానాలపై రైతులకు, వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా అథారిటీ కార్యదర్శి మారం అర్పిత రెడ్డి సూచించారు. మందమర్రి మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం రైతు సాగు చట్టాలు, న్యాయ సహాయ విధానాలపై మండల పరిధిలోని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుల మందులను అందించడంలో వ్యవసాయ చట్టాల ప్రాముఖ్యత వాటి అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయం మూలాలను క్షుణ్ణంగా వివరించారు. ఆర్ఓఆర్ చట్టం, సవరణలు, విత్తన చట్టం, భూ సంస్కరణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి జి కల్పన మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులే లక్ష్యంగా వ్యవసాయ చట్టాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. చెన్నూర్ ఏడిఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా సంబంధిత డీలరు ద్వారా రశీదు పొంది పంట కస్లామ్ పూర్తయ్యేవరకు భద్రపరచు కోవాలని, తద్వార పంటకు విత్తనం ద్వారా నష్టం వాటిల్లినప్పుడు చట్ట పరంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి ప్రభుత్వ పథకాలైన రైతు బీమా,రైతు భరోసా, పిఎం కిసాన్, రైతు రుణమాఫీ వంటి పథకాలు, చట్టభద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి ఎండి సందాని, ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ సర్పంచులు కోట రాయలింగు, సోదరి పుణ్ణం, తిరుపతి రైతులు గుర్రం శ్రీనివాస్, రాయమల్లు, రామచందర్, కమల మనోహర్ రావ్, ఫిరోజ్, పెంచాల రాజలింగు, హనుమంత్ రెడ్డి, మండల పరిధిలోని విత్తన, ఫెర్టిలైజర్ డీలర్లు వెంకటేష్, శంకర్, మల్లేష్, శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దండారి ఉత్సవాలు ఆదివాసి ఐక్యతకు నిదర్శనం ... ఎంపీ గోడం నగేష్

**తలమడుగు అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని చర్లపల్లె గ్రామంలో బుధవారం దండారి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలందరూ ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండగ ఐక్యతను చూపుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్ తాంసి ఎక్స్ జెడ్పిటిసి రాజు బోండ్ల వెంకటస్వామి మహేందర్ యాదవ్ తాంసి ఎక్స్ ఎంపీపీ అరుణ్ ఎల్ టి శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ రామ్ రెడ్డి ప్రసాద్ రాంజీ జరిరామిరెడ్డి హేమంతరావు గ్రామస్తులు మరియు ఆదివాసులు ఈ దండారి ఉత్సవంలో పాల్గొన్నారు.

